

'పురం' వైసిపిలో ముదురుతున్న వర్గపోరు..!



ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం నియోజకవర్గంకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంది. రాజకీయంగా హేమాహేమీలు ఇక్కడ నుంచి బరిలో నిలిచారు. 2019లో వైసిపి సునామీని తట్టుకుని పురం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ గెలుపొందారు. రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన వైసిపి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మొహమ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం కల్పించారు. 2024లో ఎలాగైనా హిందూపురం గడ్డపై వైసిపి జెండాను ఎగురవేయాలన్న లక్ష్యంతో ఆ పార్టీ అధిష్టానం నాయకులకు తరచూ దిశానిర్దేశం చేస్తోంది. గత ఆరు నెలల క్రితం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర మంత్రి, రాయలసీమ పార్టీ కో ఆర్డినేటర్ పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. నాయకులు విభేదాలు వీడి అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించి వెళ్లారు. వైసిపి ముఖ్య నాయకులు ఎందరు చెబుతున్నా పురంలోని ఆ పార్టీ నాయకుల్లో విభేదాలు మాత్రం తగ్గడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే రోజురోజుకు ఇవి పెరుగుతున్నాయి తప్పా తగ్గడం లేదు.

- విడివిడిగా పార్టీ కార్యక్రమాలు
- స్వపక్షంలోనే విపక్షంలా నేతలు
- గడపగడప తరహాలోనే తూతూమంత్రంగా 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-హిందూపురం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో కూడా హిందూపురం వైసిపి నేతల్లో గ్రూపులు బయటపడ్డాయి. ప్రస్తుతం జరుగుతున్న మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో అదే సీన్ రిపీట్ అవుతోంది. ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు 2వ వార్డులో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొంటారని తెలిసి, పోలీసులు ముందస్తుగా ఆ వార్డు వైసిపి అసమ్మతి కౌన్సిలర్‌ను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న అసమ్మతి కౌన్సిలర్లు అందరూ స్టేషన్‌కు వెళ్లి సిఐపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వీరికి వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి మద్దతు ఇచ్చారు. ఇలాంటి చర్యలతో పార్టీ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌పై అసమ్మతి నాయకులు బహిరంగంగానే తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆయన నాయకత్వం మాకొద్దంటూ బహిరంగ ప్రకటలనలు గుప్పిస్తున్నారు. కొందరికే ప్రాధాన్యత ఇచ్చి, పార్టీ కోసం కష్టపడిన వారిని దూరం పెడుతున్నారనేది అసమ్మతి నేతల వాదన. ఆయనతో కలిసి తాము పని చేయలేమని రాజీనామాలు చేసి, కార్యకర్తలుగా మిగిలిపోయేందుకు సిద్ధమంటూ నాయకులు, కౌన్సిలర్లు ఏకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాత్రం పార్టీ కోసం పని చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ కలుపుకుని వెళ్తానని చెబుతున్నారు.

ఎవరి గ్రూపు వారిది..

హిందూపురంలో వైసిపిలో ఎమ్మెల్సీ ఇక్బాల్‌ది ఒక గ్రూపుగా ఉంటే, ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్‌ది మరో గ్రూపుగా ఉంది. గతేడాది దారుణ హత్యకు గురైన చౌళూరు రామకృష్ణారెడ్డి సోదరి తన తమ్ముడి కుటుంబానికి న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబానికి ఎమ్మెల్యే టికెట్టు కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈమె మద్దతుదారులు కూడా వైసిపిలో మరో వర్గంగా ఉన్నారు. వీరికి తోడు ఇటీవల దీపిక వేణురెడ్డి అనుహ్యంగా వైసిపిలో తెరపైకి వచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేలాది మంది గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపిలో తామూ ముఖ్య నాయకులం అనేలా ఇటీవల వారి కార్యక్రమాలు ఉంటున్నాయి. పార్టీ సూచించిన అభ్యర్థి వెంట వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని వీరు పైకి చెబుతున్నా ఎమ్మెల్యే టికెట్టు రేసులో వీరు కూడా ఉన్నట్లు వినికిడి. ఇలా ముఖ్య నాయకులు ఎవరికి వారు గ్రూపులను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతున్నారు. నాయకులు ఎవరికి వారుగా ఉండడంతో కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు.

రాజీనామాకు సిద్ధమైన అసమ్మతి కౌన్సిలర్లు

హిందూపురం పురపాలక సంఘంలో కొంది మంది కౌన్సిలర్లు పార్టీలో తమకు గుర్తింపు లేదని పేర్కొంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో 12 నుంచి 14 మంది కౌన్సిలర్లు రాజీనామాకు సిద్ధం అన్న సందేశాన్ని ఇటీవల పంపారు. హిందూపురం పురపాలక సంఘంలో వైసిపి గుర్తుతో 29 మంది గెలిచారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సునీత వెంకటేష్ రెడ్డి గెలిచిన అనంతరం వైసిపిలో చేరారు. దీంతో 30 మంది కౌన్సిలర్లు అధికార పార్టీలో ఉన్నారు. మున్సిపల్ అధికారులు ఎమ్మెల్సీ వర్గంలో ఉన్న వారి కోసం పని చేస్తున్నారని ఆరోపిస్తూ కొంత మంది అధికార పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహంతో ఉన్నారు. పదవుల్లో ఉండటంకంటే రాజీనామా చేయడమే మంచిదనే భావనలో ఉన్నారు. దీంతో 12 నుంచి 14 మంది కౌన్సిలర్లు రాజీనామా చేస్తామని హెచ్చరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజీనామా చేస్తామని బెదిరిస్తూ పోస్టులు పెట్టడం కాదని, వెంటనే చేసి చూపాలని ఎమ్మెల్సీ వర్గీయులు సవాల్ విసురుతున్నారు.

గందరగోళంలో మానమ్మకం నువ్వే జగన్

అసమ్మతి నేతల విమర్శలు, ప్రతి విమర్శల నేపథ్యంలో హిందూపురంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఏ మేరకు జరుగుతుందో అన్న చర్చ సాగుతోంది. బుధవారం నాడు అధికార పార్టీ కౌన్సిలర్‌ను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లడంతో వర్గపోరు సమస్య మరోమారు బహిర్గతం అయ్యింది. ఇప్పటి వరకు అసమ్మతి కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో ఎక్కడా పాల్గొన్న దాఖలాలు లేవు. వారి వార్డుల్లో ఎమ్మెల్సీ, ఛైర్‌పర్సన్ పాల్గొంటున్నా, అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం పాల్గొనడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఏ మేర విజయవంతం అవుతుందో అన్న సందేహం ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తం చేస్తున్నారు.



స్టేషన్‌లో నుంచి బయటకు వస్తున్న అసమ్మతి కౌన్సిలర్లు, వైస్ చైర్మేన్ బలరామిరెడ్డి(ఫైల్ ఫోటో)



మడకశిరలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి తదితరులు

మహనీయుడు అంబేద్కర్

జిల్లా వ్యాప్తంగా ఘన నివాళి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు, మేధావి డా॥బిఆర్.అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా డా॥బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లోనూ అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని స్పందన హాల్లో కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, డిఆర్ఒ కొండయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ డా॥బిఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, పుట్టపర్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్ తిప్పన్న, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, పుట్టపర్తి రూరల్ ఎంపీటీసీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తి ఎయిర్‌పోర్టును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

ముఖ్యమంత్రి రాక సందర్భంగా

ముందస్తు ఏర్పాట్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అనంతపురం జిల్లా నార్పల మండలంలో నిర్వహించే విద్యాదీవెన పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 17న రానున్నారు. 17వ తేదీ పుట్టపర్తి విమానాశ్రయానికి ఉదయం 9.45 గంటలకు వస్తారు. నార్పలలో కార్యక్రమాలను ముగించుకున్న అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి వస్తారు. అక్కడి నుంచే విమానంలో గన్నవరానికి తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్లోనే మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అరుణబాబు, ఎస్పీ మాధవ రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్, అడిషనల్ ఎస్పీ రామకష్ణ ప్రసాద్, ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్‌రూమ్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విమానం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కాన్వాయ్ అందుబాటులో ఉండే విధంగా వాహనాల సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలనికలెక్టర్ ట్రాన్స్‌పోర్టు అధికారిని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ రోప్ పార్టీ, బందోబస్తు అంశాలపై పోలీసులకు సూచనలు చేశారు. అనంతరం పుట్టపర్తి విమానాశ్రయం నందు భద్రతపై సంబంధించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టు టర్మినల్, రన్వే మొదలైన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాగేపల్లిలో నేడు సిపిఎం నామినేషన్

జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరు



బాగేపల్లి సిపిఎం అభ్యర్థి డా॥అనిల్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బాగేపల్లి నియోజకవర్గానికి సిపిఎం పోటీ చేస్తోంది. ఆ పార్టీ తరుపున డాక్టర్ అనిల్ కుమార్‌ను బరిలో నిలిచారు. ఆయన శనివారం నాడు బాగేపల్లిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం బాగేపల్లి పట్టణంలో భారీ ర్యాలీ, సభ నిర్వహించనున్నట్లు చిక్‌బళ్లాపుర్ జిల్లా కార్యదర్శి ఎంపి.మునివెంకటప్ప తెలిపారు. ర్యాలీ అనంతరం కెపిహెచ్‌బి గ్రౌండ్స్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సభకు పెద్దఎత్తున తరలిరావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

అంబేద్కర్ ఆశయసాధనలో సిపిఎం

బాగేపల్లి సిపిఎం అభ్యర్థి డా॥అనిల్‌కుమార్

ప్రజాశక్తి-చిలమత్తూరు

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనలో సిపిఎం ఎప్పుడూ అగ్రభాగంలో ఉంటుందని కర్నాటక రాష్ట్రం బాగేపల్లి సిపిఎం అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బాగేపల్లి తాలుకా కేంద్రంలోని ఆసుపత్రి సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. భారతదేశం గర్వించదగ్గ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం భారతదేశ సర్వతోమాభివృద్ధికి మార్గదర్శి అన్నారు. అనంతరం సిపిఎం కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప, తాలుక కార్యదర్శి రఘురాంరెడ్డి, మహిళ నాయకురాలు సావిత్రమ్మ, శ్రీరాములు, జయరాంరెడ్డి, హరీష్ పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న డా॥అనిల్‌కుమార్, సిపిఎం నాయకులు

అన్ని మతాలనూ ప్రేమించాలి

ఇఫ్తార్ విందులో సిఐ, ఎస్ఐ

ప్రజాశక్తి-బత్తలపల్లి

అన్ని మతాలనూ ప్రేమించడంతో పాటు మానవతా విలువలను పెంపొందించాలని సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ టివి శ్రీహర్ష సూచించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిములతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిములకు రంజాన్ పండుగ ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. రంజాన్ మాసంలో ఎంతో నియమ నిష్టలతో ఉపవాసాలు పాటిస్తారన్నారు. ఇలాంటి నెలలో సాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సర్వమత అభిమానంతో ముందుకు సాగాలని చెప్పారు. అన్ని మతాలనూ ప్రేమించే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రంజాన్ ఉపవాసాలను ముగించుకుని ముస్లిములు అందరూ రంజాన్ పండుగను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సిఐ, ఎస్ఐ స్వయంగా ముస్లిములకు ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు సోమశేఖరమూర్తి, ఖాశీం, పోలీస్ సిబ్బంది, ముతవల్లి కరీంసాబ్, వైస్ ముతవల్లి జిలాన్ సాబ్, కార్యదర్శి షేక్షావలి, జాయింట్ కార్యదర్శి బాబావలి, కమిటీ సభ్యులు బాబాజాన్, జిక్రియా, మాబుసాబ్, ఉస్మాన్, ముర్బుల్, అబ్దుల్‌రజాక్, నడిమింటి షాషా, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిది దర్మార్గపు పాలన

- మతవిద్వేషాలు రగిల్చే కుట్రలు
- రాష్ట్రాల హక్కుల హరింపు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు



ప్రచార భేరి సభలో ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -పెనుకొండ

కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కేంద్రంలోని బిజెపి దర్మార్గమైన పాలన సాగిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమాన్ని పెనుకొండలో శుక్రవారం ప్రారంభించారు. అంతుకు ముందు అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు 'ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం' అన్న నినాదంతో ప్రచారభేరి బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మోడీ అమిత్‌షా నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య మతవిద్వేషాలను రగులుస్తోందని చెప్పారు. మరో వైపు అదానీ, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను అప్పన్నంగా దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిరంకుశంగా అణచివేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతాఇంతా కాదన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వేజోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు వీటిలోని ఒక్కదానినీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రానికి ఆయువుపట్టులాంటి విశాఖ ఉక్కును ప్రయివేటు పరం చేస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేటర్ల కొమ్ముకాస్తోందని విమర్శించారు. ప్రజలందరినీ ఇబ్బందులపాలుజేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ నెలాఖరు వరకు ఊరూరా జరిగే పాదయాత్రలు, ప్రచార సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇఎస్.వెంకటేష్, పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, జిఎల్.నరసింహులు, ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శ రమేష్, సిఐటియ మండల కార్యదర్శి బాబావలి, గంగధర్, వెంకటరాముడు, కొండా వెంకటేష్, సిపిఐ నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-బత్తలపల్లి

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తున్న అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శుక్రవారం మండల కేంద్రంలో కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, డిసిఎంఎస్ ఛైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్రెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఘనస్వాగతం పలికారు. కదిరి నుంచి అనంతపురం వెళ్తున్న ఆయన మండలంలోని గుమ్మలకుంట టోల్‌గేట్ వద్దకు చేరుకోగానే మంత్రికి శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈసందర్భంగా కొంతసేపు స్థానిక సమస్యలు, పార్టీ విషయాలపై నేతలతో ముచ్చటించారు. అనంతరం అనంతపురం వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, పుల్లయ్య, రాంభూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బత్తలపల్లిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి బాబు తదితరులు

ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం



మాట్లాడుతున్న ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న

హిందూపురం : రాష్ట్రంలో ఉన్న 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి అందరు సిద్ధం కావాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని మేళాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆసంఘం జిల్లా అధ్యక్షులు రామమోహన్ అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తిమ్మన్న మాట్లాడుతు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతినెల 1వ తేదీ వేతనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఆంధ్రలో ఉందన్నారు. ఉద్యోగుల 11వ పిఆర్సి బకాయిలు, కరువు భత్యం బకాయిలు దాదాపు రూ.3 వేల కోట్లు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బియన్. ప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షులు జి. సూర్యుడు, సీనియర్ నాయకులు జి .గోవిందు, తిప్పన్న, వినోద్‌తో పాటు అన్ని మండల, మున్సిపల్ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ఆగడాలపై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు


ఎస్పీకి బొకె అందిస్తున్న పరిటాల శ్రీరామ్, సునీత

పుట్టపర్తి అర్బన్ : వైసిపి నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వాటిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు, ఎస్ పి మాధవరెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విన్నవించారు. ఈ మేరకు వారు కలెక్టర్‌ను, ఎస్‌పిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ రెండు నియోజకవర్గాల పరిస్థితులు, వైసిపి నాయకుల తీరు గురించి వివరించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎస్ పి వారికి తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ ధర్మవరం మండలం తుమ్మల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పై వైసిపి నేత జెడ్పి వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి దాడికి పాల్పడ్డాడనిబాధితుడు ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు నామమాత్రం కేసు నమోదు చేశారని అన్నారు. బాధితునికి కిడ్నాప్ చేసి చంపే ప్రయత్నం చేసిన వైసీపీ నాయకులకు బెయిల్ బుల్ సెక్షన్లు నమోదు చేశారని ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. బియ్యం అక్రమ రవాణా, ఇసుక దందా, భూ ఆక్రమణల గురించి ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు దగ్ధం

గాండ్లపెంట : మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీలోని గురువారం రాత్రి పాత చెరువు వద్ద ఉన్న మహిళారైతు పొలానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో మామిడి చెట్లు జీతాఫలం చెట్లు దగ్ధమయినట్లు మహిళ రైతు. షమీనా తస్లీమ్ తెలిపారు. 5 ఎకరాలు పొలంలో 70 మామిడి చెటు, 80 సీతాఫలం చెట్లు సాగు చేసినట్లు చెప్పారు. గురువారం రాత్రి జరిగిన ఈఘటనలో చెట్లతో పాటు డ్రిప్పు పరికరాలు, పైపులైను దగ్ధమైపోయినట్లు తెలిపారు. దీంతో తనకు రూ.1.50 లక్షల నష్టం జరిగిందనిప్రభుత్వమే ఆదుకోవాలని ఆమె కోరారు.

గుడిసె దగ్ధం

తలుపుల : మండలంలోని ఈదుల కుంట్ల పల్లి పంచాయతీ భూపతి వాండ్లపల్లి గ్రామంలోని చిన్నన్నకు చెందిన గుడిసె దగ్ధమైంది. ఈ గుడిసెలో పశువులు ఉన్నట్లు గమనించిన గ్రామస్తులు వాటిని ప్రమాదం నుంచి తప్పించారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ వేరుశనగ గడ్డి కాలిపోయిందని స్థానికులు తెలిపారు.

కారుణ్య నియామకాలు చేపట్టండి

హిందూపురం : రెవిన్యూ విభాగంలో పని చేస్తున్న విఆర్ఎల వేతనాలను పెంచి...వెంటనే కారుణ్య నియమకాలు చేపట్టాలని విఆర్ఎలు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి వినతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, చంద్ర, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్లు విడుదల

ఓబుళదేవరచెరువు : ఎం. కొత్తపల్లి బండపై ఉన్న శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్లను శుక్రవారం రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దర్ కునుకుంట్ల శ్రీధర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

పెనుకొండ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో అబ్దుల్ కలామ్ అభివృద్ధి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పెనుకొండ డి ఎస్ పి హుస్సేన్ పీరా శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సీఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్ బాబు, అబ్దుల్ కలామ్ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మిట్ట ఆంజనేయస్వామి, మాజీ సర్పంచి కె .శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

పెనుకొండ : వైసిపినాయకుల దాడులతో గాయపడిన వ్యక్తిని టీడీపీ జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి శుక్రవారం పరామర్శించారు. మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యుల ఇంటికి వైసీపీ నాయకులు స్టిక్కర్లు అతికిస్తుండగా ప్రశ్నించిన శ్రీరాములునాయక్ కుటుంబం అడ్డుకుంది. దీంతో మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులు ఇంటికి వైసీపీ నాయకులు స్టిక్కర్లు అతికిస్తుండగా మీరు ఏమి చేశారని స్టికర్ మా ఇంటికి అతికిస్తున్నారని ప్రశ్నించిన శ్రీరాములునాయక్ కుటుంబం పై స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయగా స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న ఈ సందర్భంగా బి. కె. పార్థసారథి శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సిద్దయ్య, సర్పంచి శ్రీనివాసులు, గుట్టూరు సుబ్బరాయుడు, మరువపల్లి రాము, మాజీ ఎంపీటీసీ తిప్పన్న, మాజీ సర్పంచి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ మేళాను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సీజనల్ వ్యాధులు , వడదెబ్బ, తదితర వ్యాధులను దష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించిన హెల్త్ మేళా కార్యక్రమాలను సత్యసాయి జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి సందర్శించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి లో జరుగు హెల్త్ మేళా కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగరాజు నాయక్, సిహెచ్ఒ నగేష్ , సుపర్ వైజర్లు చంద్రకళ, వెంకట రమణ, ఎంఎల్‌హెచ్‌పి అపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు రాజశేఖర్, ప్రమీల ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారి

చలో తాడేపల్లిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పెనుకొండ


సమావేశంలో పాల్గొన్న నాయకులు

హలో గిరిజన చలో తాడేపల్లిని విజయవంతం చేయాలని గిరిజన జాతి హక్కుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హరిలాల్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివాసీ గిరిజన సంఘాల అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరిలాల్ నాయక్ మాట్లాడుతూ బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ మార్చి 24 వ తేదీన ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేశారని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఉండి కూడా తీర్మానం చేస్తున్నా,గిరిజనులకు అన్యాయం జరుగుతున్నా నోరు మెదపకుండా ఎస్టీ శాసన సభ్యులు ఉన్నారని వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ద్రోహం తలపెట్టిన ముఖ్యమంత్రి ఇంటిని ఈ నెల 24 న ముట్టడించాలని ఈ నెల 7 వ తేదీన ఆదివాసీ మేధావుల వేదిక అధ్యక్షుడు అనుముల వంశీకృష్ణ అధ్యక్షతన విజయవాడలో జరిగిన ఆదివాసీ మేధావుల అఖిల పక్ష సమావేశంలో తీర్మానించామన్నారు. ఈ నెల 24 న రాష్ట్రంలో 26జిల్లాల నుండి ముట్టడించుటకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నారని ,ఈ జిల్లా నుండి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాతి హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్ నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అంజు నాయక్, సత్య సాయి జిల్లా అధ్యక్షులు సంపత్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ నాయక్, జిల్లా కార్యదర్శి భరత్ నాయక్, పెనుకొండ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు


కదిరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న 'బత్తల' తదితరులు


హిందూపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్రంలో ప్రతి ఇంటిలో సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం కదిరి కుమ్మరవాండ్ల పల్లి పంచాయతీ గంగన్నగరి పల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జగనన్న నువ్వే మా నమ్మకం అనే నినాదంతో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, వైస్ ఎంపీపీ వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు బాహుద్దీన్, ఏసు, శీనా, వేణు, పాపిరెడ్డి, చంద్ర, కిరణ్, నగేష్, రాజు నాయక్ బత్తల యువ సేన తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : పాదయాత్ర, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం హిందూపురం పురపాలక సంఘంలో పలు వార్డుల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు. ప్రతి గడప గడపకూ వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మారుతీ రెడ్డి, ఇతర కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల పరిధిలోని తవలంమర్రి గ్రామపంచాయతీ బండ్రేపల్లి లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహసారథులు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో వాలెంటీర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలోని పులేరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్నిశుక్రవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలను సర్పంచి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, ఎంపీటీసీ ఐదర్‌వలి, ఉప సర్పంచి శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ లలితమ్మ, చౌడి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రైతులకు అందుబాటులో ఉండండి

ప్రజాశక్తి - మడకశిర రూరల్

రైతులకు పంటసాగులో తగిన సలహాలు సూచనలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని సిడిసిఎల్ఆర్ సి కార్యాలయంలో జెడ్ బిఎన్ఎఫ్ సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధునాతన పద్ధతిలో వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జడ్ బిఎన్ఎఫ్ సంస్థను స్థాపించారని తెలిపారు. దీనికి అనుగుణంగా రైతులకు ఉద్యోగులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు వీర నరేష్, తిమ్మప్ప, జెడ్ బిఎన్ఎఫ్ డిఎ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనురాగాలకు ప్రతీక రంజాన్

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రేమానురాగాలకు ప్రతీక రంజాన్ మాసం అని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు కదిరి పట్టణంలోని అడపాల వీధి మజీద్‌లో ఆ వార్డ్ కౌన్సిలర్ రమేష్ రెడ్డి రజిత, వైసిపి నాయకులు ప్రణీత్ రెడ్డి అధ్వర్యంలో ఇఫ్తార్ విందును శుక్రవారం ఇచ్చారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల మొహమ్మద్, ఆవుల స్వామి, ఖాసిం, ఇస్మాయిల్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు, నాయకులు

సమస్యలు పరిష్కరించాలని విఆర్ఎల వినతి

మడకశిర : రెవెన్యూ శాఖలో విఆర్ఎలుగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కారం చేయు విధంగా స్ఫూర్తినివ్వాలని కోరుకుంటూ వీఆర్ఏలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల అధ్యక్షుడు వెంకటరమణ ఉపాధ్యక్షుడు నాగరాజులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటి వరకు పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు అంబేద్కర్ స్ఫూర్తితో తమకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే ఈ వినతి పత్రాన్ని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానిక వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్రీరాములు, గంగాధర్, బాలాజీ, పరమేష్, మహేష్, రామాంజి తదితరులు పాల్గొన్నారు .

కలెక్టర్, ఎస్‌పిని కలిసిన మాజీ మంత్రి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ అరుణ్ బాబును, ఎస్పి మాధవరెడ్డిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం పల్లెతో పాటు ఆ పార్టీ నాయకులు జిల్లా ఉన్నత అధికారులను కలిసి బొకేలు అందజేశారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అందుకు తమ వంతు సహకారం అందిస్తామని పల్లె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ దిల్షాద్‌బీ, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఊరు వాకిలి సురేష్, గజ్జల వెంకటరాముడు, అంబులెన్స్ రమేష్, ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశకి - మడకశిర

మడకశిర అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సిఐ భార్గవ రెడ్డి హాజరయ్యారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మడకశిర అగ్నిమాపక కేంద్రాధికారి విజయ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

కులవివక్ష నిర్మూలనలో కృషి చేద్దాం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కుల వివక్ష నిర్మూలనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని రైతు సంఘం జిల్లా నాయకులు బడా సుబ్బిరెడ్డి పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కదిరిలోని సిపిఎంకార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, కెవిపిఎస్ నారాయణ, ఫాజిల్, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

పేదల వ్యతిరేక పాలనను సాగనంపుదాం : టిడిపి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలో పేదల వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ఉన్న ముత్తరాసి కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను విపరీతంగా పెంచారన్నారు.

దళితులకు రక్షణ కరువు

ప్రజాశకి - రామగిరి

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆశయం నేటికీ నెరవేరలేదన్నారు. ముఖ్యంగా వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే బడుగు, బలహీన వర్గాలు తమ హక్కుల కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నూతన ఎస్పీని కలిసిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ వి మాధవరెడ్డిని శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మెల్యేలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి,కదిరి, పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎస్పీని జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సహకరించాలని ఎస్పీ ఈ సందర్భంగా వారిని కోరారు. అదే విధంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆమె ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని పరిస్థితులను ఎస్పీకి వివరించారు.



ఎస్పీని కలిసిన ప్రజాప్రతినిధులు


దాతలను సన్మానిస్తున్న దృశ్యం

దాతలకు సన్మానం

ప్రజాశక్తి - గోరంట్ల

వైకుంఠ రథానికి, మృత దేహాలను నిలువ ఉంచే ఫ్రీజర్ల ఏర్పాటుకు విరాళాలు అందించిన దాతలను పట్టణంలో ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీపీ ప్రమీల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రీనివాసులుకు సేవాపతకం

కళ్యాణదుర్గం : ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా అందించే పోలీసు సేవా పథకాల్లో కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులుకు మహోన్నత సేవాపతకం వరించింది. ఇటీవల జిల్లాలో అంతర్రాష్ట్ర ఆయుధ ముఠాను అరెస్టు చేయడంలో, హవాలా దోపిడీ చేసిన కేరళ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు కేసులో కీలకపాత్ర పోషించినందుకు సేవా పతకం లభించింది. ఈయన 2006లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు సేవా పతకం, 2013లో ఇండియన్ పోలీసు మెడల్, 2017లో పోలీసు ఉత్తమ సేవా పతకం పొందారు. ఇప్పుడు మహోన్నత సేవా పతకం అందుకోవడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలతోపాటు సామాన్య ప్రజానీకం అభినందిస్తున్నారు.

బడుగుల పక్షపాతి బిఆర్.అంబేద్కర్



హిందూపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



రొద్దంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బికె,

జిల్లావ్యాప్తంగా ఘన నివాళి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఎస్పి మాధవరెడ్డి కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎస్పి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉన్నత వర్గాల నుంచి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్యసాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, ఎఆర్ డీఎస్పీ విజయకుమార్, ఎస్‌బి సీఐ రవీందర్‌రెడ్డి, ఆర్ఐ టైటస్, ఆర్ఐ శ్రీశైలంరెడ్డి, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, ఎఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

నంబులపూలకుంట : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంతేగాకుండా దేశానికి రాజ్యాంగాన్ని రచించి ఇచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.

మడకశిర : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అఖిలపక్ష, ప్రజా సంఘాల నేతలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, వైటీ ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పురుషోత్తం, జోనల్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, దళిత, ఉపాధ్యాయ ప్రజాసంఘాల నేతలు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ విశ్రాంత ఉద్యోగి మల్లికార్జున, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బూతన్న, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, పట్టణ కన్వీనర్ మనోహర్, కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : అంబేద్కర్ జయంతి వేడుకలు భాగంగా పట్టణంలో యువకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో ముత్యాల పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ, హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాయుడు, గోరంట్ల సర్పంచి సరోజ నాగే నాయక్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి జయరాం నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొద్దం : అంబేద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు రొద్దం సచివాలయం 1లో తహశీల్దార్ అనంతచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఈవోఆర్డీ కేశవరెడ్డి, వి ఆర్‌ఒలు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బరత్నమ్మ, నరసింహులు, నరహరి, చిన్నప్పయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంబేద్కర్ జయంతి వేడుకలను బత్తలపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు. చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటిసీ జిబి శివకుమార్, సర్పంచులు, దళిత యువకులు. పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు. ఎర్రగుడి శ్రీరాములు, మోతాది వెంకటరమణ, మోతాది అకులప్ప, బి ఉత్తన్న జంపాల వెంకటరమణ, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్ ఫయాజ్ అలీ మాజీ జడ్పిటిసి ,,,,,,,,భాస్కర్ రెడ్డి. సింగల్ విండో అధ్యక్షుడు ఎస్పీ హైదర్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ : అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ సర్కిల్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్లో సవితమ్మ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

కదిరి : వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకట రమణ, కదిరి టౌన్ ప్రెసిడెంట్ బాహుద్దీన్, వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, దళిత నేత కొమ్ము భాస్కర్, కదిరి రూరల్ వైస్ ఎంపిపి బత్తల ఆదినారాయణ, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్, యేసు రత్నం, ముబారక్, జాహ్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం సున్నపుగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగేళ్ల రంజిత్, కార్యదర్శి మామిళ్ల పృథ్వీరాజ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కొత్తచెరువులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ టిడిపి వైయస్సార్ మాల మహానాడు పార్టీల నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు అలాగే డీఈవో కార్యాలయంలో డీఈవో మీనాక్షి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుక్కపట్నం : అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నియోజకవర్గ అధ్యక్షురాలు సాకే యశోద, సర్పంచి నాగలక్ష్మి రాజు, సత్య సాయిజిల్లా టిడిపి కార్యదర్శి సాముకోటి ఆదినారాయణ, నాయకులు వెంకట నారాయణ రెడ్డి, లావణ్య గౌడ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్ అని పెడపల్లి సర్పంచి మంగ్లీ బాయ్ పేర్కొన్నారు. పెడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్, ఎంపీటీసీ సరస్వతి బాయ్, పంచాయతీ సెక్రెటరీ నరేష్, వార్డ్ మెంబర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తిరుపాల్, శ్రీనివాసులు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ ఎంపీపీ ఆదినారాయణ, నాయకులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని దోడగట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత తదిరులు పాల్గొన్నారు. విగ్రహ దాత సవిత మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనం గురించి వివరించారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని పలు చోట్ల అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ర్యాలీగా చేపట్టారు. అంబేద్కర్ సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ భాస్కర్, యుటిఎఫ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణచ బూతన్న, జోగప్ప తదితరులు పాల్గొన్నారు

అమరాపురం : మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తనకల్లు : మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకటిమానపల్లి మాజీ ఎంపీటీసీ నారాయణ, నారాయణప్ప, చిన్నప్ప, పారేసు, శంకర తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల పరిధిలోని ఈదుల బలాపురం గ్రామానికి చెందిన యువకులు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం హిందూపురం మండలం మోత్కుపల్లి గ్రామంలో గల రూప వృద్ధాశ్రమానికి సరుకులు అందజేశారు. ఒక క్వింటాల్ బియ్యం, పది కేజీల కందిపప్పు, ఐదు లీటర్ల వంటనూనె, ఐదు కేజీల చక్కెరను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అంజన మూర్తి, వెంకటనారాయణ, సదా శివ, అనుశ్రీ , అంజనమ్మ ,నారాయణమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : అంబేద్కర్ జయంతిన ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిటీ గౌరవ అధ్యక్షులు తలుపుల గంగాధర్, కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబన్న , డిపో మేనేజర్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

హిందూపురం : అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సాగుతోందని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటుఉ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబికాలక్ష్మినారాయణ, రమేష్‌కుమార్, అమర్నాథ్, చంద్రమోహన్, ఆదినారాయణ, దుర్గా నవీన్, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.. సిపిఎం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నరసింహప్ప, రాము తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెనుకొండ : పట్టణంలోని కోర్టు ఆవరణలో, న్యాయవాదులు భవనములో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శంకర్ రావు , జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసల సయ్యద్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో ఎజిపిఎం భాస్కర్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఎజిపి భాస్కర్ రెడ్డి,న్యాయవాదులు ఎన్.వి.శివ శర్మ, ఆసిఫ్,నాగిరెడ్డి మోహన్ నాయక్, శ్రీనివాస్, అశ్వర్థనారాయణ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కె. కార్తీక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధర్మవరం టౌన్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కళాజ్యోతిలో ఉన్న విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు పెనుజూరినాగరాజు, భాగ్యలక్ష్మి, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, చౌడయ్య, పురుషోత్తంరెడ్డి, చాంద్‌బాషా తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిడిపి నాయకులు బోయ రవిచంద్ర చింత పులుసు పెద్దన్న, మేకల రామాంజినేయులు, నాగూర్‌హుస్సేన్, క్రిష్ణాపురం జమీర్ అహమ్మద్, రాళ్లపల్లి షరీఫ్, అంబటిపనత్, పల్లపు రవీంద్ర, గోసలశ్రీరాములు, చీమలరామాంజి, గంగారపు రవి, అత్తార్ హీంబాషా, కేశగాళ్ల శీన, పల్లపు శివశంకర్, ఇర్షాద్, తిరుమలేష్, తోట వాసుదేవ, మందల సురేష్, చెలిమి శివరాం, నాగేంద్ర పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, నాయకులు బెస్త శ్రీనివాసులు, నాయుడునాయక్ తదితరులు నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జయసింహా, ఆంజనేయులు, రామకృష్ణనాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, రామాంజినేయులు, లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా ఎపి మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గొడ్డుమర్రి వెంకటేష్, వెంకటరమణ, పరశు రాముడు, రామ్మోహన్, తీర్థప్రసాద్, పవన్ కల్యాణ్ అంబేద్కర్ విగ్రహానికి హలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు బూదెప్ప, రామాంజినేయులు, తాడిమర్రి రామాంజినేయులు, సుధాకర్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సత్యకృష్ణ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చెన్నేకొత్తపల్లి : అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే న్యామద్దెల ఆటో ముత్యాలప్ప ఆర్థిక సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పీటీసీ మెట్టు గోవిందరెడ్డి, సర్పంచి ధనుశ్రీ, ఎంపిడిఒ నాగరాజునాయక్, హౌసింగ్ ఎఇ నాగరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ డోలా రామచంద్రారెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకులు ప్యాదిండి నరసింహారెడ్డి, పవనకుమార్‌రెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.